క్లుప్తంగా

సిలిండర్ ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

కొడంగల్: గ్యాస్ సిలిండర్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక శాఖ సిబ్బంది సూచించారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని వినాయక చౌరస్తాలోని రత్నా కాంప్లెక్స్‌లో అద్దెకు ఉంటున్న వారికి గ్యాస్ వాడకంపై అవగాహన కల్పించారు. కొడంగల్ ఇన్‌చార్జి ఫైర్ అధికారి పవన్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా గ్యాస్ సిలిండర్ వాడకంపై సలహాలు సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. ఫైర్ సిబ్బంది మతీన్, శ్రీనివాస్, శ్యామప్ప, బురానుద్దీన్, శాంతీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

వీధి నాటకాలను ప్రోత్సహిద్దాం



కళాకారులకు విరాళం అందజేస్తున్న నేతలు

పూడూరు: ప్రతి ఒక్కరూ పౌరాణిక, వీధి నాటకాలను ప్రోత్సహించాలని సర్పంచ్ సంధ్యాభాస్కర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సోమన్‌గుర్తిలో సోమవారం నిర్వహించిన శివ గంగ కల్యాణం నాటకాన్ని గ్రామస్తులతో కలిసి సర్పంచ్ తిలకించారు. ఈ సందర్భంగా నాటక పాత్రధారులకు రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఉపసర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు బుచ్చన్న, మాజీద్, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకటేశ్, నాయకులు జంగయ్య, సత్తయ్య, రామస్వామి, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను మరవొద్దు: ఏఎంసీ చైర్మన్



గిరిజనులకు నగదు అందజేస్తున్న విఠల్‌నాయక్

యాలాల: ఈనెల 24, 25 తేదీల్లో బాణాపూర్‌లో జరిగే సంత్ సేవాలాల్ జయంతి, భవానీమాతా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తాండూరు ఏఎంసీ చైర్మన్ విఠల్ నాయక్ చెప్పారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మహిళలకు గిరిజన సంప్రదాయ దుస్తుల కొనుగోలుకు రూ.2 లక్షల నగదు అందజేసి మాట్లాడారు. సాంప్రదాయ కట్టుబాట్లను మరిచిపోరాదని చెప్పారు. ఈ సందర్భంగా విఠల్‌నాయక్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలిబాయి, కమ్లీబాయి, రుక్కిబాయి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

దోమ: రాష్ట్ర ప్రభుత్వం పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని జెడ్పీటీసీ నాగిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన శాహజాదీ బేగం అనారోగ్యంతో నగరంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈవిషయాన్ని వైస్‌ఎంపీపీ మల్లేశం జెడ్పీటీసీ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో జెడ్పీటీసీ.. ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి కింద రూ.46,500 చెక్కును మంజూరు చేయించారు. ఆ చెక్కును సోమవారం పరిగి పట్టణంలోని జెడ్పీటీసీ నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. సీఎంఆర్‌ఎఫ్ పథకం నిరుపేదలకు వరంలా మారిందన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ వైద్యం చేయించుకున్నప్పుడు వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్‌ఎస్ కమిటీ అధ్యక్షుడు మల్లేశం, బీఆర్‌ఎస్ పార్టీ అధికార ప్రతినిధి శిధర్ రెడ్డి, నాయకులు నందయ్య, వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'రెగ్యులరైజేషన్ జీఓను విడుదల చేయండి'

యాలాల: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం ముగిసినప్పటికీ ప్రభుత్వం రెగ్యులరైజేషన్ జీఓ విడుదల చేయకపోవడం పట్ల మండల పంచాయతీ కార్యదర్శులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీఓ పుష్పలీలకు సమ్మె నోటీసును అందించారు. అనంతరం పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ విషయంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాటను నిలుపుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి సీఎం హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తారకచారి, సుధాకర్, వెంకట్‌రెడ్డి, పావని, అంజయ్య, లలిత, ఉదయ్ తదితరులు ఉన్నారు.

ఆ బస్టాండ్.. సమస్యలకు నెలవు

- నీటివసతి, విద్యుత్ సరఫరాకు నోచుకోని నవాబుపేట బస్టాండ్
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు



నవాబుపేట బస్టాండు

నవాబుపేట: నిత్యం ప్రయాణికులతో కళకళలాడే ఆర్టీసీ బస్టాండ్ అసౌకర్యాల నడుమ కొట్టుమిట్టాడుతోంది. కనీస వసతులులేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ ఆవరణలోని మరుగుదొడ్లు, మూత్రశాలలు నిరుపయోగంగా మారాయి. వివరాల్లోకి వెళ్తే.. నవాబుపేట మండల కేంద్రంలో 30 ఏళ్ల కింద 4 ఎకరాల స్థలంలో అప్పటి ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించింది. బస్టాండుతో పాటు అందులో స్టాల్లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించారు. అయితే వాటికి నీటి సౌకర్యం కల్పించలేదు. దీంతో మరుగుదొడ్లు, మూత్రశాలలను ప్రజలు ఉపయోగించుకోలేని పరిస్థితి. ఒకటి, రెండుకు వస్తే ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకునేదాక ఊపిరి బిగబట్టుకోవాల్సిన పరిస్థితి.

తాగునీరు, కరెంటు సరఫరా లేదు..

బస్టాండ్ నిర్మించిన నాటి నుంచి ఇప్పటివరకు అందులో విద్యుత్ సదుపాయం, తాగునీరు ఏర్పాటు చేయలేదు. దీంతో వేసవిలో ఎండతాపానికి ఫ్యాన్లు లేక, దాహం వేసినపుడు నీళ్ల లేక ప్రయాణికుల ఇబ్బందులు వర్ణణాతీతం. కరెంట్ సౌకర్యం లేకపోవడంతో చీకటి పడితే చాలు ఆకతాయిలకు, అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వందలాదిమంది రాకపోకలు..

నవాబుపేట మండల కేంద్రం మీదుగా వికారాబాద్ నుంచి శంకర్‌పల్లి, శంకర్‌పల్లి నుంచి వికారాబాద్ వరకు నిత్యం 8 బస్సు 4 ట్రిప్పులు రాకపోకలు సాగిస్తున్నాయి. వందలాదిమంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారు. కానీ బస్టాండులో మాత్రం ఆర్టీసీ అధికారులు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బస్టాండులో సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

> **ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం**
>
> నవాబుపేట బస్టాండులో ప్రయాణికులకు ఎలాంటి సదుపాయాలు లేవు. కరెంటు, నీటి సౌకర్యం కల్పించాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. అనుమతులు రాగానే వాటి ఏర్పాటుకు కృషి చేస్తాం. ఆసక్త ఉన్నవారు ముందుకు వస్తే స్టాళ్లను అద్దెకు ఇస్తాం – బక్షినాయక్, డీఎం, వికారాబాద్

సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలి

ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి: సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషిచేయాలని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సూచించారు. సోమవారం పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మొత్తం 21 అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గ్రామాల్లో వేసవి వచ్చిందంటే నీటి కోసం ప్రజలు అల్లాడుతుండేవారని.. నేడు మిషన్ భగీరథ ద్వారా నీటి కష్టాలు తీరాయన్నారు. దళితబంధు, రైతు బీమా, రైతు బంధు పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్‌రావు, జెడ్పీటీసీ హరిప్రియ, వైస్‌ఎంపీపీ సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, మండల విద్యాధికారి హరిశ్చందర్, ఎంపీడీఓ శేషగిరిశర్మ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా సమావేశం..

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పాఠశాలల్లో మరమ్మతు పనులను చేపడితే బిల్లులు చేసేందుకు ఏఈ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకవచ్చారు. ఎంబీ చేయమంటే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని డబ్బులు ఇవ్వకపోతే చేయడం లేదని ఆరోపించారు. మిషన్ భగీరథ పనులపై ఎన్నిసార్లు సభ దృష్టికి తీసుకువచ్చిన పనులను పూర్తిచేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూప్‌ఖాన్‌పేట్, బాబాపూర్, కల్లాపూర్ తదితర గ్రామాల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని పరిష్కరించాలని సభ్యులు కోరారు. ఈసారి సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కరించకపోతే రానున్న సమావేశాలను బైకాట్ చేస్తామని హెచ్చరించారు.

నేటి నుంచి రెండో విడత 'పల్లెపల్లెకు పైలెట్'

బషీరాబాద్: తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నిర్వహిస్తున్న 'పల్లెపల్లెకు పైలెట్' రెండవ విడత కార్యక్రమం నేటి నుంచి బషీరాబాద్ మండలంలో ప్రారంభం కానునంది. మంగళవారం నుంచి శుక్రవారం వరకు 4 రోజుల పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని పార్టీ మండల అధ్యక్షుడు రామునాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కాశింపూర్ దగ్గర ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు విధిగా పాల్గొనాలని కోరారు.

గొర్ల పంపిణీని వేగవంతం చేయండి

కలెక్టర్‌కు గొర్లకాపరుల వినతి

యాలాల: ప్రభుత్వం సబ్సిడీపై లబ్ధిదారులకు అందించే గొర్రెలు, మేకల పంపిణీని రెండు నెలల్లోగా పూర్తిచేసేలా చూడాలని గొర్లకాపరుల యాలాల మండల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం గొర్లకాపరుల సంఘం మండల అధ్యక్షుడు మహిపాల్ మాట్లాడుతూ.. యాలాల మండలం నుంచి గతంలో డీడీల రూపంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈసారి అవకాశం కల్పించాలన్నారు. కాగా ఈసారి గొర్రెలు, మేకల కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుడు తన వాటాను నేరుగా ఖాతాల్లో వేయాలనే నిబంధన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య, గోపాల్, కిష్టప్ప, సందప్ప, మాణిక్యప్ప, రాములు, మల్లప్ప తదితరులు ఉన్నారు.

రెండో విడత పంపిణీపై అవగాహన

దోమ: గొర్లకాపరులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని పశువైద్యాధికారి ఆనంద్ అన్నారు. దోమ మండల కేంద్రంలోని రైతువేదికలో ఆయా గ్రామాల గొర్లకాపరులకు రెండో విడత గొర్ల పంపిణీపై అవగాహన సదస్సును నిర్వహించారు. గతంలో డ్రా పద్ధతిలో 100 మందిని ఎంపిక చేశామని.. అందులో 50 మందికి మొదటి విడత కింద గొర్లు పంపిణీ చేశామన్నారు. రెండో విడుత గొర్ల పంపిణీకి అర్హులైన 50 మంది అభ్యర్థులు బ్యాంకులో డీడీలు తీసి నెఫ్ట ద్వారా నగదు బదీలు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం మండల పశువైద్యశాలలో సంప్రదించాలని ఆయన కోరారు.

మానవ సంబంధాలకు ప్రతిబింబం 'బలగం'

- ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి
- పలు గ్రామాల్లో సినిమా ప్రదర్శన



బొంరాస్‌పేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట: తెలంగాణ యాస, భాషతో కూడిన 'బలగం' సినిమా మానవ సంబంధాలకు ప్రతిబింబమని సినీ నటుడు మైమ్ మధు అన్నారు. ఆదివారం రాత్రి దుద్యాల మండల పరిధిలోని లగచర్లలో గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల నాయకులు బోగమోని సురేశ్‌రాజ్ ఆధ్వర్యంలో బలగం సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బలగం సినిమా ప్రదర్శనను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా బలగం సినిమాలో కొమురయ్య చిన్న కొడుకు(మొగిలి)గా నటించిన మైమ్ మధు హాజరయ్యారు. నాయకులు, గ్రామస్తులు మైమ్ మధు, పట్నం నరేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, నరేశ్‌గౌడ్, ఎల్లప్ప, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోట్‌పల్లిలో సినిమా ప్రదర్శన..

బంట్వారం: కోట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం రాత్రి సర్పంచ్ నక్కల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బలగం సినిమాను ప్రదర్శించారు. గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై బలగం సినిమాను తిలకించారు. ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి ఎంపీటీసీ మహేష్‌గౌడ్, మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షుడు బందెయ్య, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

కందనెల్లి గ్రామంలో..

పెద్దేముల్: పల్లె జనమంతా బలగంగా మారుతుంది. పెద్దేముల్ మండంలోని కందనెల్లి గ్రామంలో ఆదివారం రాత్రి బలగం సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. గ్రామ సర్పంచ్, నాయకుల ఆధ్వర్యంలో చిత్రాన్న ప్రదర్శించారు. సినిమాలోని పలు సన్నివేశాలకు ప్రజలు కంటతడి పెట్టారు.



బంట్వారం: బలగం సినిమాను తిలకిస్తున్న గ్రామస్తులు

సమస్యలను త్వరగా పరిష్కరించండి

'మీతో నేను'లో ఎమ్మెల్యే ఆనంద్



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

అనంతగిరి: ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అధికారులను ఆదేశించారు. వికారాబాద్ పట్టణంలోని 16, 27 వార్డుల్లో సోమవారం ఉదయం మీతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల విషయమై అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర, పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి

ఫైర్ ఆఫీసర్ నాగార్జున



రక్తదానం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

తాండూరు టౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తాండూరు పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నాగార్జునతో పాటు 35 మంది ఫైర్ సిబ్బంది, ఇతరులు రక్తదానం చేశారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఓ మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. ముఖ్యంగా యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. వేసవికాలంలో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వంట చేసిన అనంతరం గ్యాస్ ఆఫ్ చేయడం లేదా కట్టెల పొయ్యిని పూర్తిగా ఆర్పేయాలన్నారు. గ్రామాల్లో గడ్డివాముల దగ్గర ఎలాంటి మంటలు పెట్టరాదని, తాగేసిన బీడీ, సిగరెట్ ముక్కలను విధిగా ఆర్పేయాలన్నారు. రక్తదానం చేసిన సిబ్బంది, ఇతరులను ఈసందర్భంగా ఆయన అభినందించారు.

గౌతపూర్ సర్పంచ్‌కు సన్మానం



రాజప్పగౌడ్‌ను సన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

తాండూరు రూరల్: మండల పరిధిలోని గౌతపూర్ గ్రామం జిల్లా ఉత్తమ పంచాయతీ అవార్డు కైవసం చేసుకోవడంతో ఆ గ్రామ సర్పంచ్ రాజప్పగౌడ్‌ను సోమవారం బీసీ సంఘం ప్రతినిధులు సన్మానించారు. బీసీలు ఐక్యంగా ఉండి అన్నిరంగాల్లో రాణించాలని కోరారు. అనంతరం సర్పంచ్ రాజప్పగౌడ్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, గౌతపూర్ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్, నిజామాబాద్ ఏఏస్పీ మధుసూదన్‌రావు, నేతలు.. మనోహర్, షకూర్, వెంకటేశ్, హరిగౌడ్, రాము, వెంకట్, శివ, అజిత్ ఠాగూర్, బసవరాజు ఉన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం: కాంగ్రెస్



కరపత్రాలను పంచుతున్న నాయకులు

దౌల్తాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రావు పిలుపునిచ్చారు. మండలంలోని గోకఫసల్‌వాద్ గ్రామంలో సోమవారం హాథ్‌సే హాథ్‌సే జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, నాయకులు వీరన్న, సత్యపాల్, కుర్మనిదస్తప్ప, చరణ్‌కుమార్, రాములు, భీంరెడ్డి, మొహన్‌నాయక్, నర్సింగ్‌బాన్ సింగ్, మహిపాల్, కృష్ణ తదితరులున్నారు.

నేడు ఎమ్మెల్సీ ఇఫ్తార్ విందు

తాండూరు టౌన్: ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాండూరు టౌన్‌లోని చెన్‌గేష్‌పూర్ రోడ్డు మార్గంలోని క్లాసిక్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 6 గంటలకు ఇఫ్తార్ విందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

ఆర్థిసాయం అందజేత

కుల్కచర్ల: కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం గొరిగడ్డ తండాకు చెందిన నాగ్యనాయక్ మృతిచెందాడు. స్థానిక నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు ప్రజలకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాంచందర్, లాలు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా కాంగ్రెస్..

కుల్కచర్ల: పేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని చౌడాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రాములునాయక్ అన్నారు. చౌడాపూర్ మండలం కల్మన్‌కాల్వ గ్రామానికి చెందిన సాంతయ్య సోమవారం మృతిచెందారు.విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసహాయాన్ని అందించారు. నాయకులు ఖాదర్ పాష, విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, నర్సింహులు, ఆంజనేయులు, ఆజంపాష పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కుల్కచర్ల: ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణతో గ్రామాల్లో ప్రశాంత వాతవరణం నెలకొంటుందని మందిపల్ సర్పంచ్ మఠం ప్రమీల అన్నారు. చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయానికి సోమవారం రూ.51వేల విరాళాన్ని సర్పంచ్ అందించారు. నాయకులు చందు, శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్ష

పెద్దేముల్: పెద్దేముల్ మండల తట్టెపల్లిని మండలంగా ప్రకటించాలంటూ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారంతో 10వ రోజుకు చేరుకుంది. తట్టెపల్లిని మండలంగా ప్రకటించే వరకు తమ దీక్ష కొనసాగిస్తామని సాధన కమిటీ సభ్యులు గోపాల్, శంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కిష్టప్ప, మాజీ సర్పంచ్ గెమ్యా నాయక్, గోపాల్, పండరి, మునావత్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించుకోండి

ప్రజావాణిలో తహసీల్దార్లు

మోమిన్‌పేట: భూ సమస్యలకు సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లతో ఫిర్యాదు చేయాలని తహసీల్దార్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలనుంచి పలు ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కొరకు తగిన డాక్యుమెంట్లను ఫిర్యాదుతో జతపర్చాలన్నారు. సమస్యలు చెప్పేముందు పూర్తి అవగాహనతో రావాలని సూచించారు. ఫిర్యాదులో పేర్కొన్న విధంగా మీసేవలో దరఖాస్తు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ధరణి సమస్యలను మీసేవలో దరఖాస్తు చేసి తగిన ఆధారాలను తహసీల్దార్ కార్యాలయంలో అందించాలన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి..

బంట్వారం: రైతులు ప్రజావాణిని సద్వినియోగం చేసుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిశీలించారు. ప్రజావాణిలో ధరణికి సంబంధించిన దరఖాస్తులే ఎక్కువగా వస్తున్నాయని.. రికార్డులు సరిచూసి ధరణిలో దరఖాస్తు చేసుకునే విధానాన్ని రైతలుకు వివరిస్తున్నట్లు ఆయన చెప్పారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయతకు ప్రతీక ఇఫ్తార్



దౌల్తాబాద్: దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

అనంతగిరి: ఇఫ్తార్ విందులు ఆత్మీయతకు ప్రతీక అని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం పట్టణంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఇమామ్, మౌజన్లకు దుస్తుల పంపిణీ..

దౌల్తాబాద్: రంజాన్ పండుగ సందర్భంగా ఇమామ్ మరియు మౌజంలకు సోమవారం ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి స్థానిక మజీద్‌లో దుస్తులు పంపిణీ చేశారు. ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ మహిపాల్, మాజీ జెడ్పీటీసీ మొహన్‌రెడ్డి, నరోత్తంరెడ్డి, భీములు తదితరులున్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

13 ఎంపీటీసీలకు గాను ముగ్గురే హాజరు

యాలాల: మండల సర్వసభ్య సమావేశం సోమవారం కోరం లేక వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని రెండు రోజుల క్రితం ఎంపీడీఓ పుష్పలీల సర్క్యులర్‌ను విడుదల చేశారు. కాగా సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తాతో పాటు ఎంపీటీసీలు రాములు(పగిడియాల), స్వరూపరాణి(జుంటుపల్లి), పలు గ్రామాల సర్పంచ్‌లు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. భోజన విరామం తర్వాత మిగితా ఎంపీటీసీ సభ్యులు వస్తారని ఆశించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. సర్వసభ్య సమావేశ నిర్వహణకు సభ్యుల సంఖ్య (మొత్తం 13 మంది ఎంపీటీసీ సభ్యులు)లో 1/3 వంతు ఉండాల్సి ఉండగా.. కేవలం ముగ్గురు ఎంపీటీసీలు మాత్రమే హాజరవడంతో సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ ప్రకటించారు.

కావాలనే సభకు దూరంగా ఎంపీటీసీలు...!

కాగా గత కొంతకాలంగా ఎమ్మెల్యే వర్గానికి చెందిన ఎంపీపీ బాలేశ్వర్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మధ్య వర్గపోరు నడుస్తోంది. ఈ క్రమంలో సోమవారం జరగాల్సిన సర్వ సభ్య సమావేశానికి పలువురు ఎంపీటీసీలు కావాలనే దూరంగా ఉన్నట్లు తెలిసింది. బుధవారం(రేపు) కూడా ఎంపీటీసీలు సమావేశానికి దూరంగా ఉండే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

సీపీఆర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

కుల్కచర్ల: ఎవరైనా ఆకస్మికంగా గుండెపోటుకు గురైన సందర్భంలో సీపీఆర్ ద్వారా అతన్ని బతికించే అవకాశాలు ఉంటాయని కుల్కచర్ల ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, మండల వైద్యాధికారి వాజుద్దీన్ తెలిపారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీపీఆర్ సిస్టంపై మండలంలోని ఆయా శాఖల అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏపీఎం శోభ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.